# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 286 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.02.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## రాష్ట్రపతి భవన్ లో మోగనున్న పెళ్లి బాజాలు




ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

భవన్ చరిత్రలోనే తొలిసారి ఉద్యోగి వివాహానికి ప్రత్యేక అనుమతిచ్చిన ప్రెసిడెంట్ ముర్ము ఈ నెల 12న రాష్ట్రపతి భవన్ పీఎస్ వో పూనమ్ గుప్తా వివాహం వరుడు సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అవనీశ్ కుమార్ మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్‌లో వివాహ వేడుకలు రాష్ట్రపతి భవన్ చరిత్రలో తొలిసారి ఓ ఉద్యోగి వివాహానికి భవన్ వేదిక కానుంది. రాష్ట్రపతి వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్ వో) గా విధులు నిర్వహిస్తున్న సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం జరుపుకునేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక అనుమతిచ్చారు. దీంతో ఈ నెల 12న పూనమ్ గుప్తా వివాహం రాష్ట్రపతి భవన్ లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్ లో జరగనుంది. జమ్మూకాశ్మీర్ లో సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా సేవలందిస్తున్న అవనీశ్ కుమార్ తో పూనమ్ గుప్తా ఏడడుగులు వేయనున్నారు. వరుడు కూడా సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కావడంతో రాష్ట్రపతి ఈ ప్రత్యేక అనుమతినిచ్చినట్లు తెలుస్తోంది. భద్రతాపరమైన కారణాల దృష్ట్యా ఈ వివాహ వేడుకకు అతికొద్దిమంది బంధువులు, అత్యంత సన్నిహితులకు మాత్రమే ఆహ్వానం అందినట్లు సమాచారం. కాగా, మధ్యప్రదేశ్ కు చెందిన పూనమ్ గుప్తా 2018లో యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ పరీక్షలో 81వ ర్యాంక్ సాధించారు. ఇటీవల జరిగిన గణతంత్ర వేడుకల్లో సీఆర్ పీఎఫ్ మహిళా దళానికి పూనమ్ గుప్తా సారథ్యం వహించారు.

## ఐర్లాండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం ..తెలుగు విద్యార్థులు దుర్మరణం

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : ఐర్లాండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మరణించారు. మృతులను పల్నాడు జిల్లాకు చెందిన చెరుకూరి సురేశ్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన చిట్టూరి భార్గవ్‌గా గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చిట్టూరి సాయిబాబా అయ్యప్పనగర్‌లో నివాసం ఉంటున్నాడు. ప్యూరిఫైడ్ వాటర్ పరికరాల బిజినెస్ చేస్తున్నాడు. అతని పెద్ద కుమారుడు భార్గవ్ (25)ను ఉన్నత చదువుల కోసం మూడేళ్ల క్రితం ఐర్లాండ్‌కు పంపించారు. అక్కడ కార్లోలోని సౌత్‌ఈస్ట్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతున్నారు. అలాగే పల్నాడు జిల్లా రొంపిచర్లకు చెందిన చెరుకూరి రామకోటయ్య పెద్దకుమారుడు సురేశ్ (26) ఉన్నత చదువుల కోసం ఏడాది కిందట ఐర్లాండ్‌కు వెళ్లారు. వీరిద్దరూ అక్కడే ఇద్దరు స్నేహితులయ్యారు. ఈ క్రమంలోనే శుక్రవారం (జనవరి 31) రాత్రి వీరిద్దరూ మరికొంతమంది స్నేహితులతో కలిసి కారులో బయటకు వెళ్లారు.

## నలుగురిలో అననప్పుడు అట్రాసిటీ చట్టం వర్తించదు

కావాలనే అందరి ఎదుటా అవమానించే ఉద్దేశంతో దూషిస్తేనే ఆ చట్టం వర్తిస్తుందిసర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరణ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

అవమానించే ఉద్దేశంతో అందరి ఎదుటా కులం పేరుతో దూషించనప్పుడు ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద కేసు పెట్టడం కుదరదంటూ తమిళనాడుకు చెందిన ఒకవ్యక్తిపై దాఖలైన కేసును సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఆ చట్టంలోని సెక్షన్ 3(1)(ఆర్), సెక్షన్ 3(1)(ఎస్) ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను అవమానించడమే లక్ష్యంగా అందరి ముందూ కావాలని దూషిస్తేనే దాన్ని బహిరంగంగా జరిగిన ఘటనగా భావించాలని.. నాలుగు గోడల మధ్య ఒక కార్యాలయంలో జరిగిన ఘటనను ఈ సెక్షన్ల కింద నేరంగా పరిగణించలేమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ మాసిహతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి చేసిన అప్పీలుపై ఈ నిర్ణయాన్ని వెలువరించింది. భూమి పట్టాలో పేరు చేర్పుపై తన తండ్రి ఇచ్చిన దరఖాస్తు పరిస్థితి గురించి తెలుసుకునేందుకు ఆ వ్యక్తి 2021 సెప్టెంబరులో స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. వివరాలు అడిగే క్రమంలో వారిద్దరి మధ్య మాటా మాటా

## కేంద్ర బడ్జెట్. రంగాల వారీగా కేటాయింపులు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

రక్షణశాఖ రూ.4,91,732 కోట్లు గ్రామీణాభివృద్ధి రూ.2,66,817కోట్లు హోంశాఖ రూ.2,33,211 కోట్లు వ్యవసాయం, అనుబంధ రంగాలు రూ.1,71,437 కోట్లు విద్య రూ.1,28,650 కోట్లు ఆరోగ్యం రూ.98,311 కోట్లు పట్టణాభివృద్ధి రూ.96,777కోట్లు ఐటీ,టెలికాం రూ.95,298 కోట్లు విద్యుత్ రూ.81,174 కోట్లు వాణిజ్యం,పరిశ్రమలు రూ.65,553కోట్లు. సామాజిక సంక్షేమం రూ.60,052 కోట్లు.

## కర్ణాటకలో గౌరవంగా చనిపోయే హక్కుఅమలు




కర్ణాటక/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

కోలుకోలేని ప్రాణాంతక రోగాలతో బాధపడుతున్న వారికి గొప్ప ఉపశమనం సుప్రీంకోర్టు ఆదేశాలను అమల్లోకి తెచ్చిన కర్ణాటక ప్రభుత్వం రెండు దశల్లో రోగి ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షణ వైద్య బృందం పంపిన నివేదికకు కోర్టు ఓకే చెబితే అమలు వైద్య నిపుణుల పర్యవేక్షణలో లైఫ్ సపోర్ట్ తొలగించి రోగి ప్రశాంతంగా చనిపోయే వెసులుబాటు ప్రాణాంతక జబ్బులతో బాధపడుతూ లైఫ్ సపోర్ట్‌తో కూడా కోలుకోని రోగులు 'గౌరవంగా చనిపోయే హక్కు'ను కర్ణాటక ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆరోగ్య శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ హక్కును ప్రసాదించే ముందు రెండు దశల్లో మెడికల్ రివ్యూ ఉంటుంది. ప్రాథమిక బోర్డులోని ముగ్గురు వైద్యులు రోగి పరిస్థితిని పర్యవేక్షిస్తారు. అంతేమంది వైద్యులతోపాటు ప్రభుత్వంనియమించిన వైద్యుడితోకూడిన సెకండరీబోర్డు కోర్టుకు నివేదిక సమర్పించడానికి మొదటి బోర్డు గుర్తించిన అంశాలను పరిశీలిస్తుంది. ఆ నివేదికను పరిశీలించిన కోర్టు కనుక అంగీకరిస్తే వైద్య నిపుణుల పర్యవేక్షణలో రోగి లైఫ్ సపోర్ట్‌ను తొలగించి అతడు ప్రశాంతంగా చనిపోయే అవకాశం కల్పిస్తారు. అయితే, సంబంధిత రోగి బంధువులు కోరినమీదటేఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. కోలుకోలేని రోగులకు దీర్ఘకాలిక బాధల నుంచి విముక్తి కల్పించడంపై దృష్టి పెట్టిన సుప్రీంకోర్టు.. ఇలాంటి వారికి గౌరవప్రదంగా చనిపోయే హక్కును కల్పించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండురావ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. కోలుకోలేని ప్రాణాంతక జబ్బులతో బాధపడుతున్న రోగులకు దీనివల్ల ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. ఇది చాలా ముఖ్యమైన అడుగు అని, దీని వల్ల చాలా కుటుంబాలు, వ్యక్తులకు గొప్ప ఉపశమనం లభిస్తుందని తెలిపారు.

## యుద్ధ క్షేత్రంలో అశువులు బాసిన ఇంద్రవెల్లి అమరులకు పుష్పాంజలి ఘటించిన ఆదివాసి విప్లవ వీరమనిత మంత్రి సీతక్క.

విప్లవ వీర తిలకం దిద్దుకున్న ఆదివాసి వైతాళికురాలు ఆమె.
ఎక్కడ ఉన్నా.ఎలా ఉన్నా.ఏమైె ఉన్నా.



అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 1

తనకున్నది ఒకే జీవితం, తన తుది శ్వాస వరకు ప్రజా సేవలో ఉంటానంటుంది మహా విప్లవ యోధురాలు, సమ్మక్క సారలమ్మల వారసురాలు, ములుగు కారడవిలో విరజిల్లిన జాబిల్లి మంత్రి సీతక్క. నేడు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి సీతక్క నాగోబా జాతరలో పాల్గొనే ముందు ఆదివాసి సాంప్రదాయ వస్త్రాధారణతో ఇంద్రవెల్లి అమరుల స్థూపాన్ని సందర్శించి, యుద్ధ క్షేత్రంలో అశువులు బాసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళు లర్పించారు. తదనంతరం నాగోబా దేవత ఆశీర్వాదాలు పొంది తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉ ఒడాలని దైవ సన్నిధిలో ప్రార్టించినట్లు తెలియజేశారు. అలాగే జాతరకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలుగకుండా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.బి

## వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలమ్మ!

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 01




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ 2025 ఫిబ్రవరి 1, న శనివారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరసగా ఎనిమిదో సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ లో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు ఎన్నో ఆశలు పెట్టుకున్నా రు. ఎలాంటి ప్రకటన వస్తుందని,ఎదురు చూస్తూ ఉండగా ఇవ్వాలా ఉదయం 11 గంటలకు బడ్జెట్ ను నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారు క్లీన్?టెక్ మిషన్ కింద సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహం


పరిశ్రమలకు ప్రోత్సాహం కోసం నేషనల్ మానుఫ్యాక్చరింగ్ మిషన్

రూ.30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డుల వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్ల దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు సంస్కరణలకు ప్రోత్సాహంగా రాష్ట్రాలకు 5 ఏళ్ల వ్యవధితో వడ్డీ లేని రుణాలు జల్ జీవన్ మిషన్ కింద 15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించాం ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించేందుకు మరిన్ని నిధులు రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులలి 8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్వాడీ 2.0 దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్?ల ఏర్పాటు పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథక బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాట కంది, మినుములు, మసూర్‌లను కొనుగోలు చేయనున్న కేంద్ర పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు. ఇది 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కార్యక్రమాన్ని ప్రకటించిన కేంద్రమంత్రి దేశంలో వెనుకబడిన జిల్లాలో వ్యవసాయానికి ప్రోత్సాహం0 గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన. ఇది 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి. ఎంఎస్ఎంఈలకిచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంప స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంప బొమ్మల తయారీకి ప్రత్యేక పథక అధికోత్పత్తి వంగడాల కోసం ప్రత్యేక జాతీయ మిషన్ 2024 జులై నుంచి వందకుపైగా అధికోత్పత్తి వంగడాలు విడుద. పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రత్యేక మిషన్ పత్తి రైతులకు మేలు చేసేలా దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తి మిషన్. రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్లు కోట్ల రుణాల 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాల సంస్కరణల అమలు చేస్తే ప్రోత్సాహకాల గిగ్ వర్కర్లకు గుర్తింపు కార్డు ఈ-శ్రమ్ పోర్టల్ కింద నమోద కోటి మంది గిగ్ వర్కర్లకు పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పన ఎగుమతుల్లో 45 శాతం వరకు ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం ఎంఎస్ఎంఈలకు వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు 27 రంగాల్లో స్టార్టప్‌లకు రుణాల కోసం ప్రత్యేక కార్యాచరణ నమోదు చేసుకున్న సూక్ష్మ సంస్థలకు రూ.5 లక్షలతో క్రెడిట్ కార్డు సూక్ష్మ సంస్థలకు తొలి ఏడాది 10 లక్షల వరకు క్రెడిట్ కార్డుల ఎంఎస్ఎంఈలకు రూ.10 వేల కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్ ఏర్పాటు బి ఎస్ ఎన్. స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తా లిటిగేషన్లను తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధాన మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో ఉంచుకుని వ్యక్తిగత పన్ను విధాన సీనియర్ టి డి ఎస మినహాయింపు రూ 50వేల నుంచి రూ. 1లక్షకు పెంపు అప్‌డేటెడ్ ఇన్‌కమ్ ట్యాక్స్ నమోదుకు నాలుగేళ్లు పొడిగింపు ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్.డి.ఐ.లకు అనుమతులు.

## అమరావతికేంద్ర బడ్జెట్ 2025ను ముఖ్యమంత్రిచంద్రబాబు స్వాగతించారు.

దేశ ఆర్థిక వ్యవస్థకువెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు
పన్ను మినహాయింపు గొప్ప పరిణామమని తెలిపారు.
ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందన్నారు.

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1 ప్రజా అనుకూల ప్రగతిశీల బడ్జెట్ను ఇవాళ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారన్నారు. మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతని చ్చారన్న సీఎం రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. జాతీయ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ కీలక అడుగులు సూచిస్తోందని తెలిపారు. దేశానికిసుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్గా పనిచేస్తుందన్నారు. సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.



# మహిళా సంఘం అధ్యక్షురాలు ఎంపిక




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మంథన్ గోడ్ గ్రామంలోని శకుంతల మహిళ డ్వాక్రా భవనం నందు గ్రామ సంఘం లీడర్స్ అధ్యక్షురాలు కార్యదర్శి కోశాధికారిని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షురాలిగా వడ్ల స్వప్న, కార్యదర్శిగా బోడి సుజాత ని కోశాధికారిగా టీ జయమ్మ ఉపాధ్యక్షురాలుగా అనంతమ్మ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా ఎర్నాగాన్ పల్లి అధ్యక్షురాలుగా అనంతమ్మ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఎం వనజ కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ శ్రీనివాసులు హనుమంతు మరియు వివిధ మహిళా సంఘాల అధ్యక్షురాలు కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




నివాస న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, ఫిబ్రవరి 28 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# చిన్నారి ని ఆశీర్వధించిన ఇన్ టుస్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి



మంగపేట మండలం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా సూచనల మేరకు శనివారం రోజు మంగపేట మండల తిమ్మంపేట గ్రామానికి చెందిన.మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి – లక్ష్మి రజిత ల కుమార్తె మోక్షత శ్రీ ఓనిలా అలంకరణ వేడుక కు హాజరై చిన్నారి ని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి లతో పాటు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం..

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : శుక్రవారం అర్ధరాత్రి ఊట్లపల్లి వేదాంతపురం పంచాయితీ తిమ్మంపేట సమీపంలో గల విద్యుత్ స్థంభాన్ని గుర్తు తెలియని వాహనం ఒకటి ఢీ కొట్టింది. దీంతో వినాయక పురం 33 కేవీ సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా నిలిచిపోయి గ్రామీణ ప్రాంతం మొత్తం అంధంకారం నెలకొంది. విషయం తెలుసుకున్న ఎన్.పీ.డీ.సీ.ఎల్ ఏఈ సంతోష్ ఏడీఈ వెంకటరత్నం కు సమాచారం ఇచ్చారు. ఈయన డీఈ నందయ్య అనుమతితో అర్ధరాత్రి యుద్ద ప్రాతిపదికన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్ శాఖ సిబ్బందికి పలువురు వినియోగదారులు దన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ శివశంకర్, కాంట్రాక్టర్ సతీష్, వినాయక పురం, అశ్వారావుపేట సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

-బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు పృధ్వీరాజ్.



పటాన్ చేరు: ఫిబ్రవరి 1 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్నటువంటి శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ అధ్యక్షుడు రఘు, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి, గ్రామస్తులు సమక్షంలో ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధను ప్రోత్సహించేలా అన్ని మతాల దేవాలయాల అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. గత మూడు తరాలుగా మా కుటుంబం పేదల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తోంది. ఇళ్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మా కుటుంబం చేపట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతోంది. ఇప్పుడు నేనూ మా కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పటాన్‌చెరు పెద్దల సహకారంతో మరింత సమగ్రంగా ముందుకు సాగుతాను. భవిష్యత్తులో ప్రజలు ఆశించే విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పృథ్వీరాజ్ అన్నారు.

# తెలంగాణలో పది స్థానాలకు ఉప ఎన్నిక రానుందా



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసును నిన్న సుప్రీం కోర్టు విచారిస్తూ.. కొన్ని ఘాటు వ్యాఖ్యలు చేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. అంటే ఇంకో వారం రోజుల్లో అసెంబ్లీ స్పీకర్ ఏదో ఒక నిర్ణయం తీసుకోక తప్పదు. పైగా ఇటీవల కేరళ హైకోర్టు కూడా పార్టీ ఫిరాయింపులపై స్పందిస్తూ.. పార్టీ మారాలనుకునే ఎమ్మెల్యేలు రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లాలని సూచించింది. ఇవన్నీ నిశితంగా గమనిస్తే.. తెలంగాణలో 10 స్థానాలకు ఉప ఎన్నిక రావడం ఖాయమన్న విషయం స్పష్టమవుతుంది. అంతే కాదు.చాలా రోజుల తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిన్న పార్టీ కార్యకర్తలతో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద ప్రకంపనం సృష్టించాయి. అన్నీ గంభీరంగా, మౌనంగా చూస్తున్నా.. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ.. కాంగ్రెస్ సర్కార్‌పై ప్రత్యక్ష పోరుకు సిద్ధమైనట్టు నిన్న కేసీఆర్ హింట్ ఇచ్చారు. త్వరలో న్యాయస్థానాలు ఇచ్చే తీర్పుతో ఉప ఎన్నికలు రావడం పక్కా అని కేసీఆర్ భావిస్తున్నట్లు ఉన్నారు. ఇవి దృష్టిలో పెట్టుకొనే.. తాను త్వరలో ప్రజా క్షేత్రంలోకి వస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారని టాక్ నడుస్తుంది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకవేళ రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పేలా లేదు. గత కొన్ని రోజులగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు చూస్తే.. రేవంత్ సర్కార్‌కు గడ్డుకాలం నడుస్తుంది. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపై ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీశారు. అన్ని వర్గాల ప్రజల ధర్నాలు, నిరసనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. మొన్నటికి మొన్న కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో నిర్వహించిన పోల్‌లో కూడా కాంగ్రెస్ పాలన బాగాలేదు అని సుమారు 70% మంది ప్రజలు ఓటేశారు. భారతదేశ చరిత్రలో అధికారంలో వచ్చిన ఏడాది కాలంలోనే ఇంత ప్రజా వ్యతిరేకత సంపాదించుకున్న మొట్టమొదటి ప్రభుత్వం బహుశా ఇదేనేమో. ఇలాంటి తరుణంలో.. ఉప ఎన్నికలకు కనుక వస్తే రేవంత్ రెడ్డికి చుక్కలు కనిపించడం తథ్యం. అంతే కాదు.. ఫిబ్రవరి నెలాఖరులో ఒక భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు కూడా నిన్న కేసీఆర్ ప్రకటించారు. ఈ సభను తన పార్టీ శ్రేణులను ఉప ఎన్నికల కోసం సమాయత్తం చేసేందుకు కేసీఆర్ ఉపయోగించుకోనున్నాడా అనేది వేచి చూడాలి.

# ఎల్లుండి నుంచి ఖాతాల్లోకి డబ్బులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

ఎల్లుండి నుంచి ఖాతాల్లోకి డబ్బులు జనవరి 26న ప్రారంభించిన 4 పథకాలను గ్రామాల వారీగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈనెల 3 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనుంది. ఇప్పటికే రాష్ట్రంలో 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రారంభించింది. మిగిలిన గ్రామాల్లో రోజు విడిచి రోజు 40 రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. మార్చి 31లోగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# టౌన్ ప్లానింగ్ సహకారమే లోపాయ కారి ఒప్పందమే?

-నిరంతరాయంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు!!

-చర్చనీయాంశంగా మారిన టౌన్ ప్లానింగ్ తీరు

అమీన్ పూర్ : జనవరి 31 (నివాస్ న్యూస్ ప్రతినిధి) టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి? నిత్యం వార్తలు వస్తున్నా అక్రమ నిర్మాణాలను కనీసం కన్నెత్తి కూడా చూడకుండా వ్యవహరిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కోకొల్లలుగా కొనసాగుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల దారుల వద్ద నుండి భారీ ఎత్తున ముడుపులు పుచ్చుకొని అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి, ముడుపులు పుచ్చుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ యే సమయాలలో ఎలా నిర్మాణం చేయాలో ఫిర్యాదులు వస్తే ఎలా వ్యవహరించాలో అక్రమ నిర్మాణదారులకు తెలియజేస్తు నిర్మాణాలు పూర్తయ్యే వరకు సహకారం అందిస్తున్నారని నిరంతరాయంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలే ఇందుకు సాక్ష్యమని పలువురు ఆరోపిస్తున్నారు, టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు కళ్ళు మూసుకొని పిల్లి పాలు తాగిన చందంగా ఉందని, నిరంతరాయంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుకు అద్దం పడుతుందని ఇప్పటికైనా గుసగుసలు అపవాదులను నిజం చేసే విధంగా ఉన్న తీరును





మార్చుకొని సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర వార్షిక బడ్జెట్ (2025-26)పై విడుదల చేసిన ప్రకటన

**దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్**

**పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్**

**రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం**

**తెలంగాణసహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా**

**గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది**

**తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం**

**కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి**

**2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా**

**భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను రూపకల్పన**

**పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్**

**ఇది సంక్షేమ బడ్జెట్-ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ**

**ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు**

**బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి**

**కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది. తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నా. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు



చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా. మొత్తంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్.దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

# మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలు సర్ధుబాటు

అశ్వారావుపేట : తెలంగాణ ప్రభుత్వం అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయితీ తో పాటు మరో రెండు పంచాయితీల తో అశ్వారావుపేట మేజర్ పంచాయితీ కి మున్సిపల్ హెూదా కల్పించడంతో మండలంలోని ప్రాదేశిక నియోజక వర్గా (ఎంపీటీసీ)లను సైతం సర్దుబాటు చేసినట్లు ఎంపిడివో ప్రవీణ్ కుమార్ రాజకీయ పార్టీల నేతలకు సూచించారు.అశ్వారావుపేట,గుర్రాల చెరువు,పేరాయిగూడెం పంచాయితీల పరిధిలో 8 ఎంపీటీసీ స్థానాలను రద్దు చేసి వీటి పరిధిలో ఉన్న పాత అల్లిగూడెం పంచాయితీని ఊట్లపల్లి ప్రాదేశిక నియోజక వర్గంలో,వేదాంతపురం పంచాయితీ ఓటర్లను వినాయకపురం ప్రాదేశిక నియోజక వర్గం స్థానాల్లో విలీనం చేసినట్లు వివరించారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఎంపీటీసీ ల సర్దుబాటుపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ అంశంపై రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలు స్వీకరించారు.ఏజన్సీ స్థానాలను ఏజన్సీ,నాన్ ఏజన్సీ స్థానాలను నాన్ ఏజెన్సీలో వాటికి అనుగుణంగా సర్దుబాటు చేసినట్లు ఎంపీడీవో నాయకులకు స్పష్టం చేశారు. కానీ వివిధ పార్టీల నాయకులు ఈ ప్రతిపాదనలు ఓటర్లకు ఇబ్బందికరంగా ఉంటాయని, పాత అల్లిగూడెం ను నారం వారి గూడెం ప్రాదేశిక నియోజక వర్గంలో, వేదాంతపురం ను ఊట్లపల్లి ఎంపీటీసీ స్థానాల్లో కలపాలని సూచించారు

# తెలంగాణలో 4 పథకాలు ఎల్లుండి నుంచి ఖాతాల్లోకి డబ్బులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

హైదరాబాద్ గత నెల 26న ప్రారంభించిన నాలుగు పథకాలను గ్రామాల వారీగా అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నెల 3వ తేదీ నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనుంది. ఇప్పటికే 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రారంభించింది. మిగిలిన గ్రామాల్లో రోజు విడిచి రోజు 40 రోజుల్లో పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. మార్చి 31 లోగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళు ,, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో మొత్తంగా 12,845 గ్రామాలు ఉన్నాయి. ఇందులో 563 గ్రామాల్లో ఈ గత నెల 26వ తేదీన నాలుగు పథకాలను ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఇక మిగిలిన గ్రామాల్లో రోజు విడిచి రోజు కనీసం 600 గ్రామాల చొప్పున 40 రోజుల వ్యవధిలో అన్ని గ్రామాల్లో ఈ పథకాలు పూర్తి చేసేలా షెడ్యూల్ రూపొందిస్తున్నారు అధికారులు. లబ్ధిదారులకు సంబంధించిన జాబితాను ఫైనల్ చేసుకున్నాకే ఆయా గ్రామాలకు షెడ్యూల్ ఇవ్వనున్నారు. ప్రతి గ్రామంలో నాలుగు పథకాలు అమలు చేయాల్సి ఉంది. దీంతో అన్ని శాఖలు సమన్వయం చేసుకోవాల్సి వస్తోంది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ కేసీఆర్ ఎఫెక్ట్.



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

హైదరాబాద్ తెలంగాణ కాంగ్రెస్‌లో అలజడి నెలకొన్నట్టు తెలుస్తోంది. తాజాగా పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. హైదరాబాద్ సమీపంలోని ఓ హోటల్‌లో వీరంతా సమావేశం అయ్యారు. అయితే, ఓ కేబినెట్ మంత్రి వ్యవహరిస్తున్న తీరుపై వీరు అసంతృప్తిగా ఉన్నారనే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యేలు సమాలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఎమ్మెల్యేల సమావేశంపై కాంగ్రెస్‌లో చర్చ మొదలైంది. ఇక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మంత్రులతో సమావేశం కానున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులతో సీఎం భేటీ అవనున్నారు. అయితే, అధికారులు లేకుండా కేవలం మంత్రులతో సీఎం భేటీ కొనసాగే అవకాశముంది. దీంతో రాజకీయపరమైన చర్చ జరుగుతుందని టాక్ వినిపిసస్తోంది. ఈ నేపథ్యంలో మేజర్ పొలిటికల్ డెసిషన్ వస్తుందా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు.. సోషల్ మీడియాలో కాంగ్రెస్ నేతలు పెట్టిన పోల్ అంశం కూడా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ పెట్టిన పోల్.. ప్రభుత్వానికి షాక్ ఇచ్చింది. 70 శాతం బీఆర్ఎస్‌కు అనుకూలంగా, 30 శాతం కాంగ్రెస్‌కు ఫేవర్‌గా ఓట్లు పడ్డాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోల్ రావడం హస్తం నేతలకు మింగుడు పడటం లేదని సమాచారం. ఈ నేపథ్యంలో కొందరు కాంగ్రెస్ నేతలు దిక్కులు చూస్తున్నారనే చర్చ సైతం నడుస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై నిన్ననే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విరుచుకుపడిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో జరుగుతున్న విషయాలను నేను గంభీరంగా, మౌనంగా చూస్తున్నా.. నాకు కొడితే వట్టిగా కొట్టుడు అలవాటు లేదు. నాలుగు రోజులు కానీయ్ అన్నట్లు చూస్తున్నా. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయింది. కాంగ్రెస్ మెడలు వంచి భవిష్యత్తు కోసం కొట్లాడాలి. అలాగే, ప్రాణం పోయినా సరే తెలంగాణకు రక్షకులం మనమే. తెలంగాణ హక్కుల కోసం తెగించి కొట్లాడాల్సిందే అని కామెంట్స్ చేశారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. దీంతో, హస్తం నేతలు బీఆర్ఎస్ పంచన చేరే అవకాశాలు సైతం ఉన్నట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

# ఏపీ ప్రజలతరపున నిర్మలకు ధన్యవాదాలు-రామ్మోహన్‌నాయుడు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

ప్రతి ఇంటికీ కుళాయి ఇవ్వాలనేది ప్రధాని ఆలోచన వైసీపీ ప్రభుత్వంలో జల్ జీవన్ నిధులు దుర్వినియోగం 2028 వరకు జల్ జీవన్ పొడిగింపుతో ఏపీకి మేలు ఏపీకి సముచిత న్యాయం చేసేలా టీమ్ వర్క్ చేస్తాం -కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఎంత వీలైతే అంత మొత్తంలో ఏపీకి నిధులు తెస్తాం పౌరవిమానరంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది వుడాన్ స్కీమ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు ఏపీలో అదనంగా మరో 7 ఎయిర్‌పోర్టులు రాబోతున్నాయి -కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

# బీమా రంగంలో ఎఫ్ డి ఐ 100 శాతానికి పెంపు




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్ డి ఐ) పరిధిని ప్రస్తుతమున్న 74శాతం నుంచి 100 శాతానికి పెంచనున్నట్లు నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ఎఫ్. డి.ఐ విషయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనల్ని సమీక్షించి మరింత సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, మొత్తం ప్రీమియాన్ని భారత్లోనే ఇన్వెస్ట్ చేసే బీమాదారులకు ఇది వర్తించనుంది.

# రైతు భరోసా గ్రామాల వారీగా రైతు భరోసా నగదు బదిలీ ఎల్లుండి నుండి అకౌంట్లోకి డబ్బులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

రైతు భరోసా విషయంలో గత కొద్ది రోజులుగా అందరిలో అనేక అనుమానాలు ఉండగా, వాటిపై ఓ క్లారిటీ అయితే వచ్చింది. రైతు భరోసా పథకం నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. రైతు భరోసా నిధుల విడుదల రెవెన్యూ గ్రామాల వారీగా జరుగుతుంది కనుక కొన్ని జిల్లాలలో మండలానికి ఒకటి కంటే ఎక్కువ గ్రామాల సంఖ్య కనపడుతుందని తుమ్మల స్పష్టం చేశారు.వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా రైస్ తు భరోసానిధులను జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు. సాగుయోగ్యం కాని భూముల గుర్తింపు సర్వేకొనసాగుతుందని ఆయన వివరించారు. రైతు భరోసా గ్రామాల వారీగా రైతు భరోసా నగదు బదిలీ. ఎల్లుండి నుండి అకౌంట్లోకి డబ్బులు జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 563 గ్రామాల్లో ఈ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. సొంత నియోజవకర్గం కొండగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ నాలుగు పథకాలను ప్రారంచించారు. ఆ మరుసటి రోజే లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి.మిగిలిన గ్రామాల్లో రోజు విడిచి రోజు 40 రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. మార్చి 31లోగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఫిబ్రవరి 3 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనుంది. రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. ఎకరాకు పంట పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వనుండగా.. తొలి విడత సొమ్ము కింద ఎకరాకు రూ.6 వేలు జమ చేయనున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులని 600 గ్రామాలలోనే కాకుండా అంతకు రెట్టింపు గ్రామాలలో చేసే అవకాశం ఉంది. ముందు గ్రామాలలోనే ఈ రెండు స్కీమ్స్ అమలు చేయాలని ప్రభుత్వం యోచన చేస్తున్నట్టుగా తెలుస్తుంది.

# చత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్ కౌంటర్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో వరుస దెబ్బలు తగులుతున్నాయి. అయినా గుణపాఠం నేర్చుకోవడం లేదు. ఓ వైపు భద్రతా సిబ్బంది దాడులు చేస్తున్నా మావోలు మాత్రం కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయా రని పోలీస్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. అయితే ఈ ఎన్‌కౌంటర్‌పై మరింత సమాచారం రావాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలోకి చేరికలు.



నల్లబెల్లి మండలం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

నల్లబెల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో నందిగామ గ్రామనికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్రి నాగరాజు యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కంచె రవి,రఘువీర్,పోరిక వినయ్,అడ్డా అశోక్, గణేష్,గుగులోతు పవన్, మూడు సురేష్ బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో శుక్రవారం రాత్రి భారతీయ జనతా పార్టీ లో చేరారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో పేద,మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నర్సంపేట నియోజకవర్గంలో యువత పెద్దఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు.దేశ ప్రజలకు సమర్థ పాలన అందిస్తున్న బీజేపీలో నియోజకవర్గ యువత చేరాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అమలు కానీ హామీలతో అధికారం చేపట్టి సంవత్సరం దాటుతున్న ఏఒక్క హామీని అమలు చేయకుండా పబ్బం గడుపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న పథకాల్లో నరేంద్ర మోదీ గారు ప్రవేశ పెడుతున్న పథకాలే ఎక్కువగా ప్రజలకు చేరువయ్యాని, మోడీ పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తల పై ఉందన్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ యువతకు పెద్దపీట వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తుందని కాబట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు వల్లే పార్వతలు, ఈర్ల నాగరాజు,సుధాగాని ప్రమోద్,దికొండ సునీల్ పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంపై దాడి భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు రెండూ తప్పేవైసీపీ నేత కేతిరెడ్డి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే వారు ఎంత తిడుతున్నా చంద్రబాబు ఓపిగ్గా ఉన్నారన్న కేతిరెడ్డి అధిష్ఠానం దీనిని ఖండించి ఉంటే బాగుండేదన్న నేత జగన్‌ను ప్రసన్నం చేసుకునేందుకే ఇలా చేసి ఉంటారన్న కేతిరెడ్డి మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంపై దాడి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి భార్య భువనేశ్వరిపై వైసీపీ నేతల అనుచిత వ్యాఖ్యలను తాజాగా ఆ పార్టీ నేత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఖండించారు. ఇలా చేయడం ముమ్మాటికీ తప్పేనని అంగీకరించారు. దాడులకు పాల్పడటం మంచిపద్ధతి కాదని పేర్కొన్నారు. తాడిపత్రిలో తన చిన్నాన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంటిపైకి వెళ్లినప్పుడు కూడా తప్పేనని చెప్పానని గుర్తు చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు వెళ్లడం ద్వారా ఓ తప్పుడు విధానాన్ని నేర్పిస్తున్నట్టు అవుతుందని చెప్పారు. ఈ దాడులు పార్టీ నిర్ణయమని తాను అనుకోవడం లేదని, జగన్‌ను ప్రసన్నం చేసుకునేందుకే వారు ఈ దాడులకు పాల్పడి ఉంటారని కేతిరెడ్డి అభిప్రాయపడ్డారు. భువనేశ్వరిపై పార్టీ నేతలు నిజంగానే అనుచిత వ్యాఖ్యలు చేసి ఉంటే, అది తప్పని అధిష్ఠానం చెప్పి ఉంటే బాగుండేదని కేతిరెడ్డి పేర్కొన్నారు. అలా చెప్పలేదు కాబట్టే, చంద్రబాబును రాక్షసుల్లా హింసిస్తున్నారని ప్రజలు అనుకోవడం మొదలుపెట్టారని అన్నారు. అయితే, వారు ఎంత తిడుతున్నా, అవహేళనకు గురిచేసినా చంద్రబాబు మాత్రం చాలా ఓపిగ్గా ఉన్నారని, వ్యూహాత్మకంగా వ్యవహరించారని చెప్పారు. చంద్రబాబును అరెస్ట్ చేయడం, పవన్‌ను అనవసరంగా తిట్టడం వారిద్దరూ ఏకం కావడానికి ఉపయోగపడిందని కేతిరెడ్డి వివరించారు.

# పేదప్రజల ఉన్నతికి మనం నిస్వార్ధంగా చేసిన సేవలే అజరామరంగా నిలుస్తాయి వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్!

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాసరావు 64వ జయంతి వేడుకలు





విశాఖపట్నం,నివాస్ న్యూస్,ఫిబ్రవరి 1

పేదప్రజల అభ్యున్నతికి అంకితభావంతో విశ్రుష్టమైన సేవలను అనిర్వచనీయమైన రీతిలో అందించిననాడే ఈ సమాజంలో మనకంటూ ఒక విశిష్టవంతమైన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడమే కాకుండా ప్రజా హృదయాల్లో చెరగని ముద్రను వేసుకోవడం జరుగుతుందని వైయస్సార్సీపీ మహా విశాఖ జిల్లా అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దిగ్గజ మాజీ మంత్రివర్యులు,వైయస్సార్సీపీ చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ అన్నారు,మహా విశాఖ నగరంలో వన్ టౌన్ ప్రాంతంలోనున్న"శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ"లో వైయస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవత్సవ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే,వీఎంఆర్డీఏ మాజీ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు 64వ జయంతి వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ మహత్తరమైన వేడుకకు ముఖ్య అతిథిగా వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ హాజరై మహా విశాఖ నగరపాలక సంస్థ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శ్రీనివాస్,వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి,వైయస్సార్సీపీ విశాఖ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు,డాక్టర్.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు పేడాడ రమణీ కుమారి,తదితరులతో కలిసి పేదప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ.ద్రోణంరాజు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ అజాత శత్రువు,నిగర్వి,స్నేహశీలి,సేవాతత్పరులు,మృదుభాషి,అందరి తలలో నాలుకలా మెదిలిన మంచి మనస్సున్న మహారాజు స్వర్గీయ.ద్రోణంరాజు శ్రీనివాసరావు అని,నిష్కల్మషమైన మనస్సుతో అన్ని వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు,జయంతి వేడుకలను పురస్కరించుకుని"శంకర్ ఫౌండేషన్"కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని..పేద మహిళలు వృద్ధులకు చీరలు పంపిణీ..భారీ అన్నసమారాధనను ఒక విశిష్టవంతమైన వేడుకగా నిర్వహించడం జరిగింది,ఈ అజాత శత్రువు 64వ జయంతి వేడుకలో వైయస్సార్సీపీ రాష్ట్ర సీనియర్ నేత,ప్రముఖ విద్యా సంస్థల అధినేత,ప్రముఖ వ్యాపారవేత్త,జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు,విశాఖ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(వుడా)మాజీ ఛైర్మన్ పీఎస్ఎన్ రాజు(వుడా రవి),వైయస్సార్సీపీ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి కొల్లి నూకరెడ్డి,వైయస్సార్సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు బోని శివ రామకృష్ణ,నేవల్ డాక్ యార్డ్ వైయస్సార్టీయూసీ సీనియర్ నేత వానపల్లి ప్రసాదరావు,శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు వంకాయల మారుతీ ప్రసాద్,వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు గుడివాడ లతీష్,నమ్మి శ్రీనివాస ప్రసాద్,గోవింద రాజు పట్నాయక్,వైయస్సార్సీపీ సీనియర్ మహిళా నాయకురాల్లు బొందళం పద్మావతి,పాల్తేటి ఊర్వశి,జీవీఎంసీ కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు,మాజీ కార్పొరేటర్లు,వైయస్సార్సీపీ జీవీఎంసీ వివిధ వార్డుల అధ్యక్షులు,వివిధ గ్రామాల పెద్దలు,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు,వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికప్రజలు, ద్రోణంరాజు మిత్ర మండలి ప్రతినిధులు,సభ్యులు,తదితరులు వేలాది సంఖ్యలో పాల్గొని"మచ్చలేని మహా మనిషి",కీర్తిశేషులు. ద్రోణంరాజు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# గిరిజనుల్లో ఆర్థిక పురోభివృద్ధి సహకరించాలి: మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : సామాజికంగా వెనకబడిన గిరిజన రైతుల అభివృద్ధికి విద్యుత్ శాఖ అధికారులు సహకరించాలని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని ఉసిర్లగూడెంలో ఆకస్మికంగా పర్యటించారు. అనంతరం మాజీ సర్పంచ్ మొడియం నాగమణి నివాసంలో స్థానిక గిరిజన రైతులు, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. సాగు భూములు ఉన్న గిరిజనులు పొలాల్లో బోర్లు వేయించుకోవాలి. వాటికి అవసరమైన త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను రాయితీ ద్వారా మంజూరు చేయించే బాధ్యత నాదేనన్నారు. గిరిజనుల వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ లను అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏడీఈ వెంకట రత్నం, ఏఈఈ సంతోష్, ప్రముఖ నాయకులు కోటగిరి సీతారామస్వామి, కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, పీ లక్ష్మయ్య, మొడియం సూర్య చంద్ర రావు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# తెలిస్తే చెప్పండి



నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ ప్రాంతంలో సుమారు 3. సంవత్సరాలు గల బాలుడు ఏడుస్తూ కనబడటంతో స్థానికులు ఆ బాలుడిని స్థానిక పోలీసులకు అప్పగించారు ఇతని పేరును శామ్యూల్,తండ్రి పేరు యాకూబ్, తల్లి పేరు పార్వతి అని చెప్పుచున్నాడు. అతను లేదా అతని తల్లిదండ్రులు ఎవరికైనా తెలిస్తే, దయచేసి జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి. Ph: 8712580147, 871662188

# రాష్ట్రపతి భవన్ వేదికగా కమాండెంట్ పూనమ్ గుప్తా పెళ్లి!



న్యూఢిల్లీ/హైదరాబాద్ నిమోస్ న్యూస్ ఫిబ్రవరి 01

దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో పెళ్లి భాజాలు మ్రోగనున్నాయి, రాష్ట్రపతి భవన్ లో సిఎస్ఓగా సేవలందిస్తున్న సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, పూనం గుప్తా వివాహానికి, ఈ అత్యున్నత స్థాయి భవనం వేదికగా నిలవనుంది, రాష్ట్రపతి భవన్ చరిత్రలో తొలిసారి ఓ అరుదైన ఘటన చోటు చేసుకోబోతుంది. గతంలో ఎప్పుడూలేని విధంగా ఓ మహిళా ఉద్యో గి వివాహానికి రాష్ట్రపతి భవనం వేదిక కానుంది. రాష్ట్రపతి వ్యక్తిగత భద్రతాధికారి సీఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని వివాహానికి భవన్ లో ఏర్పాట్లు వేగంగా జరు గుతున్నాయి. స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇందుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. దీంతో ఈనెల 12న భవన్ లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్ లో సదరు ఉద్యోగి ని వివాహం జరగనుంది. ఇంతకీ.. రాష్ట్రపతి భవన్ లో పెళ్లిచేసుకోబోయే ఉద్యోగిని ఎవరు.. ఆమెతో పెళ్లిపీటలపై కూర్చునే వ్యక్తి ఎవరు.. ఎందుకని రాష్ట్రపతి ప్రత్యేకంగా ఆ ఉ ద్యోగిని వివాహాన్ని భవనంలో జరుపుకు నేందుకు అనుమతి ఇచ్చారు.. రాష్ట్రపతి వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్వో)గా విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా రాష్ట్రపతి భవన్ లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్ లో వివాహం చేసుకోనుంది. జమ్మూకశ్మీర్ లో సీఆర్పీ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా సేవలందిస్తున్న అవనీశ్ కుమార్ తో పూనమ్ గుప్తా వివాహం జరగనుంది. వరుడు కూడా సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారి వివాహం రాష్ట్రపతి భవన్ లో జరిగేందుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. అయితే, భద్రతాకారణాల దృష్ట్యా ఈనెల 12వ తేదీన జరిగే వారి వివాహానికి కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధువులు, అత్యంత సన్నిహితులకు మాత్రమే ఆహ్వానాలు వెళ్లాయి. పూనమ్ గుప్తా స్వస్థలం మధ్యప్రదేశ్ రాష్ట్రం శివపురి జిల్లాలోని శ్రీరామ్ కాలనీ. ఆమె తండ్రి రఘువీర్ గుప్తా. ఆయన నవోదయ విద్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నారు. పూనమ్ గుప్తా ఆంగ్ల సాహిత్యంలో పోస్టు గ్రాడ్యుయేట్ చేశారు. ఆమె బీఈడీ పూర్తి చేశారు. 2018లో యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ పరీక్షలో 81వ ర్యాంక్ సాధించారు. అనంతరం సీఆర్పీఎఫ్ లో అసిస్టెంట్ కమాండెంట్ గా పోస్టింగ్ లభించింది. విధుల పట్ల పూనమ్ అంకితభావం, వృత్తి నైపుణ్యం, ఆమె ప్రవర్తన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆకట్టుకుంది. ఆమె పెళ్లి గురించి తెలుసుకున్న ద్రౌపది ముర్ము.. రాష్ట్రపతి భవన్ లో వివాహం చేసుకునేం దుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు.

# ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఏబీ వెంకటేశ్వరరావు

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి: ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఏబీ వెంకటేశ్వరరావు నియమిస్తూ కూటమి ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఏబీ వెంకటేశ్వరరావు గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్ గా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే, వైసీపీ ప్రభుత్వం ఆయనపై అవినీతి ఆరోపణలు మోపి రెండు పర్యాయాలు సస్పెండ్ చేసింది. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏబీ వెంకటేశ్వరరావుకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకుంది. ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయడమే కాకుండా.. సస్పెన్షన్ కాలాన్ని కూడా ఇన్ సర్వీస్ కింద పరిగణిస్తామని, సస్పెన్షన్ కాలానికి వేతనం, ఇతర అలవెన్సులు కూడా చెల్లిస్తామని కొన్నిరోజుల కిందటే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా, ఆయనకు పోస్టింగ్ కూడా ఇచ్చింది. ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పదవిలో ఏబీ వెంకటేశ్వరరావు రెండేండ్ల పాటు కొనసాగుతారు.

# తెలుగు రాష్ట్రాల ఆడబిడ్డ తెలంగాణకు తీరని అన్యాయం చేశారు : జగ్గారెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : రూ.50 లక్షల కోట్లతో నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినా.. తెలంగాణకు మాత్రం ఎలాంటి కేటాయింపులు లేవని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి విమర్శలు చేశారు. శనివారం జగ్గారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కోరుకున్నట్టు బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడం నిరాశకు గురిచేసిందని అన్నారు. తెలంగాణ ప్రజలు ఏడాదికి లక్ష కోట్ల పన్నులు కడుతున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల ఆడబిడ్డ అయిన నిర్మలా సీతారామన్.. తెలంగాణకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించారు. అందులో ఇద్దరికి కేంద్రమంత్రి పదవులు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడానికి తప్ప.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో రాష్ట్రానికి ఏం ఉపయోగం లేదని మండిపడ్డారు. బడ్జెట్‌పై తెలంగాణ ప్రజలకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలమ్మతో మాట్లాడి నిధులు తీసుకురావాలని హితవు పలికారు. తెలంగాణ ప్రజల దృష్టిలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ బలహీనులుగా మిగిలిపోవడం ఖాయమని అన్నారు.

# బడ్జెట్ నిరాశకు గురిచేసింది: మంత్రి కొండా సురేఖ



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. 'ఈ బడ్జెట్ చాలా నిరాశకు గురిచేసింది. దేశంలోని కొత్త రాష్ట్రమైన తెలంగాణకు బడ్జెట్‌లో తగినంత కేటాయింపులు రాలేదనే బాధను వ్యక్తపరచడానికి నాకు మాటలు రావడం లేదు. దక్షిణాది రాష్ట్రాల నుంచి పంపిన అభ్యర్థనలను పట్టించుకోలేదు. తెలంగాణకు ఇచ్చిన హామీలను విస్మరించారు' అని ఆమె ఫైరయ్యారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం : సంగారెడ్డి ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్ తూర్పు రాష్ట్రాలకు వెళ్లిందని దక్షిణాది రాష్ట్రాల వైపు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చూడలేదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ ప్రభుత్వంపై పక్షపాతం చూపుతుందని, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టులకు బడ్జెట్ లో కేటాయింపులు లేవని ఆరోపించారు. రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకపోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ ఎంపీలు ఏం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలకు బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సెక్టార్ స్థానంలో ఉపాధి కల్పన కోసం చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి, కానీ పరిశ్రమలకు బడ్జెట్ లో కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదని, విద్యా, ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపు మాపవచ్చు, కానీ వాటికి బడ్జెట్ లో ప్రాధాన్యం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ లో తీవ్ర అన్యాయానికి గురవడమే కాకుండా అభివృద్ధి తిరోగమన దిశగా వెళుతుందన్నారు.

# దివ్యాంగుల పునరావాస పథకం గడువు పొడగింపు

భువనగిరి : రాష్ట్ర వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ. తెలంగాణ హైదరాబాద్ వారు ప్రభుత్వం అనుమతితో దివ్యాంగులు వారి జీవితాలను స్థిరపడుటకుగాను ఆర్థిక సహాయం చేయనున్నట్లు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు శనివారం తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 17 మండలాలు, 6 మున్సిపాలిటీలకు గానూ 100% రాయితీతో రూ.50,000 చొప్పున మంజూరి చేశారని, ఫిబ్రవరి రెండు నుంచి 12వ తేదీ వరకు దరఖాస్తు తేదీని పొడిగించినట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అందరూ దివ్యాంగులకు తెలియజేయునది ఏమనగా జిల్లాలోని 21 నుండి 55 సంవత్సరాల వయసు కలిగిన 40% పైన వైకల్యం కలిగిన దివ్యాంగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆన్లైన్ లో tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# "నేటి చిన్నారులు తమ తమ మాతృదేవత విలువలు తెలుసుకుని మసలుకోవాలి":శ్రీ రాఘవేంద్ర స్కూల్ డైరెక్టర్ బండి శ్రీనివాస రావు

## శ్రీ రాఘవేంద్ర స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు





విశాఖపట్నం, నివాస్ న్యూస్, ఫిబ్రవరి 1

నేటి యువత బుడి బుడి అడుగులు వేసే చిన్నతనం నుంచే మనల్ని నవమాసాలు మోసి మన ఉన్నతికి అహర్నిశలు దోహదం చేసే మన మాతృదేవత అయిన అమ్మ యొక్క గొప్పతనాన్ని, మాతృమూర్తి ప్రేమామృతాన్ని ప్రతీ ఒక్కరు అవగాహన చేసుకోవాలని విశాఖ డిఫెన్స్ అకాడమీ (వీడీఏ)డైరెక్టర్,శ్రీ రాఘవేంద్ర స్కూల్ కారస్పాండెంట్,సమతా నగర్లో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా ముక్తిధామం మాజీ ఛైర్మన్ బండి శ్రీనివాసరావు చిన్నారులకు పిలుపునిచ్చారు,గాజువాక నియోజకవర్గంలో ఉన్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)72వ వార్డులో ఉన్న విశాఖ డిఫెన్స్ అకాడమీ(వీడీఏ)వారి శ్రీ రాఘవేంద్ర స్కూల్లో వసంత పంచమి"శుభ సందర్భాన్ని పురస్కరించుకుని"అమ్మకు వందనం"అనే వినూత్నమైన వేడుకను స్కూల్ ప్రిన్సిపాల్ పల్లా రమ్య మేడం ఆధ్వర్యంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ మహత్తరమైన వేడుకకు. హాజరైన వీడీఏ డైరెక్టర్ బండి శ్రీనివాసరావు జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మ యొక్క విశిష్టతను చిన్నారులకు విద్యార్థి దశలోనే నైతిక విలువలను పెంపొందించాలన్న సంకల్పంతోనే ఈ"అమ్మకు వందనం"కార్యక్రమాన్ని ఎంతో విశిష్టత కలిగిన ఈ"వసంత పంచమి"శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వినూత్నంగా రూపొందించడం జరిగిందని,నేటి ఆధునిక కాలంలో నిరాదరణకు గురవుతున్న అమ్మ విలువను ఉన్నతిని పిల్లలకు విపులంగా విశదీకరించాలన్న లక్ష్యంతోనూ..మెరుగైన నైతిక విద్యా ప్రమాణాలను అందించాలన్న ఉద్దేశంతో ఐదు వందల మంది చిన్నారుల తల్లులకు తమ తమ పిల్లల చిన్ని చిన్ని చేతులతో స్కూల్ ఆవరణలో పాదపూజలు చేసి ఆ అమృత మూర్తుల మంగళాకరమైన దివ్యాశీస్సులను అందించడం జరిగిందని చిన్నారుల మాతృమూర్తుల హర్షధ్వానాల మధ్య వినమ్రపూర్వకంగా తెలియజేశారు,ఈ మహత్తరమైన వేడుకలో స్కూల్ డైరెక్టర్ డీఎస్ఎస్ కృష్ణ కుమార్,స్కూల్ ఇంఛార్జ్ బీ కిరణ్మయి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు,స్కూల్ సిబ్బంది,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ముందే చెప్పిన 'కలాం నిఘా



కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పోటీ చేయనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు. బిజెపి అభ్యర్థిగా అంజిరెడ్డి పేరు ప్రకటించగా.. కాంగ్రెస్ నుంచి నరేందర్ రెడ్డి పోటీ ఎదుర్కోనున్నారు. అయితే టిఆర్ఎస్ నుంచి సర్దార్ రవీందర్ సింగ్ పేరు వినిపి స్తోంది. కానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేరు ఉంటుందని,ముందే ప్రకటించింది. కలం నిఘా మీడియా. సంచలన వార్తలు అందించ డంలో ముందుండే కలం నిఘా మీడియా రాజకీయ వార్తలు అందించడంలో తీవ్రంగా కృషి చేస్తుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా కొన్నాళ్ల నుంచి ఎవరు ఉ ంటారని అని పార్టీ నాయకులు తీవ్రంగా చర్చించుకున్నారు. అయితే గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీగా పనిచేసిన జీవన్ రెడ్డి మరోసారి పోటీ చేస్తారని అన్నారు. కానీ జీవన్ రెడ్డి బరిలో లేరని పార్టీకి చెందిన కొందరు ముఖ్య నాయకులు ప్రకటించారు. దీంతో ప్రసన్న కుమార్ వంటి వారి పేర్లు కూడా వినిపించాయి. మరికొందరు కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్నారు. కానీ అన్నిటిని పరిశీలించిన తర్వాత చివరగా నరేందర్ రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థలను నెలకొల్పి ఉత్తర తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటే గెలిచే అవకాశం ఉందని పార్టీ అధిష్టానం భావించింది. మరోవైపు నరేందర్ రెడ్డి ఎప్పటినుంచో కాంగ్రెస్కు అండదండగా ఉంటూ వస్తు న్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులను కలిసిన నరేందర్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తారని అనుకున్నారు. కానీ ఆ తర్వాత వెల్లి చాలా రాజేందర్ కు టికెట్ ఇచ్చారు. అయితే ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఆయన బరిలో ఉంటే కచ్చితంగా విజయం సాధిస్తారని నమ్ముతున్నా రు. ఇప్పటికే విద్యారంగం లో ఎన్నో విజయాలు సాధించిన ఆయన ఇప్పుడు కూడా పట్టభద్రుల మద్దతును పొందుతారని చర్చించుకుంటున్నారు. అయితే బిజెపి తరపున పోటీ చేసే అంజిరెడ్డి నుంచి ఎలాంటి పోటీ ఉంటుందో నని,అంటున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కూడా బలమైన అభ్యర్థిని ప్రకటిస్తే తీవ్రంగా పోటీ ఉండే అవకాశం ఉంటుందని చర్చించు కుంటున్నారు. వీరితోపాటు కొందరు స్వతంత్రులు విద్యావంతులు కూడా బరిలో నిలుచున్నారు. ఈ నేపథ్యంలో నరేందర్ రెడ్డి ఎలాంటి విజయం సాధిస్తారో చూడాలి..మరి

# గీతాంజలి విద్యార్థులకు ఉచితంగా అగరొత్తులు తయారీ శిక్షణ



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

ఈరోజు గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ / టెక్నాలజీ చీర్యాల డైరెక్టర్ డా.ఉదయ కుమార్ సుసరియా వారి సౌజన్యంతో అదే కాలేజీనందు ఆర్ ఎస్ ఈ టి ఐ చిలుకూరు సహకారంతో 18సంవత్సరాలు నిండిన మహిళలకు అగరొత్తులు తయారీ శిక్షణ ఉచితంగా ఇవ్వడం ప్రారంభించారు. ఇందులో డైరెక్టర్ డా.ఉదయ కుమార్ సుసరియా , మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి శివ ప్రసాద్ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సాగర్ , కన్వీనర్ డాక్టర్ జి.నీరజా రాణి, కోఆర్డినేటర్, ఇన్నోవేటివ్ ఇంక్యుబాటిమ్ మేనేజర్ డాక్టర్ బి. నాగమణి, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. సుభద్ర, కోఆర్డినేటర్ డా. వి.ఎస్.త్రివేణి,ఆర్ ఎస్ ఈ టి ఐ చిలుకూరు డి మురళి మరియు చీర్యాల గ్రామ 25 మహిళలు పాల్గొన్నారు. డైరెక్టర్ డా.ఉదయ కుమార్ మరింత మందికి తెలియపరచి ఈ సదవకాశం వినియోగించు కోవాలని కోరుతూ అవసరమైనచో బస్సు సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులందరు అధ్యాపకులు డి మురళి నిల 8500165190 నందు సంప్రదించి తమ పేరును నమోదు చేసుకుని శిక్షణ ఉచితంగా పొందవచ్చు

# కానిస్టేబుల్ పై కాల్పులు జరిపిన దొంగ

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలిలో నేడు కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఓ దొంగ పోలీసులపై కాల్పులు జరిపాడు. దొంగ గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ కు వచ్చాడన్న సమాచారంతో పోలీసులు అతడిని పట్టుకునేందుకు వచ్చారు. పోలీసులను గమనించిన దొంగ వారిపై రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ వెంకట్రామ్ రెడ్డికి, ఓ బౌన్సర్ కు గాయాలయ్యాయి. కానిస్టేబుల్ తొడలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. ఎట్టకేలకు పోలీసులు దొంగను అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఆ దొంగను పోలీసులు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్ గా గుర్తించారు. అతడిపై పలు కేసులు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ కాల్పుల ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు ఆరా తీశారు. కాగా, గాయపడిన పోలీస్ కానిస్టేబుల్ ను, బౌన్సర్ ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం.

# తెలంగాణలో రాజకీయం ప్రజల అభివృద్ధికా, పార్టీల అహంకార యుద్ధానికా.?

## చుంచు కుమార్ ( సీకే ) రాజకీయ విశ్లేషణ

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 1

తెలంగాణ రాజకీయాల్లో గూడు బాగుండగా గుడ్లేసే పరిస్థితి కొనసాగుతోంది. ప్రభుత్వం–ప్రతిపక్షాల మధ్య నడుస్తున్న రాజకీయ ప్రతిష్ఠంభన, పరస్పర విమర్శలు ప్రజల అభివృద్ధికి ఎంత వరకు ఉపయోగపడతాయి? అని ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది. ఇప్పటి రాజకీయ తీరు చూస్తుంటే, అభివృద్ధి కోసం శ్రమించాల్సిన నేతలు, పరస్పర ద్వేషం, అహంకారానికి దారితీసే విధంగా వ్యవహరిస్తున్నారు.

ఫ్యాక్షన్ రాజకీయాల వైపు తెలంగాణ?

తెలంగాణ రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్నది. ఇది అభివృద్ధి రాజకీయాలకా, ఫ్యాక్షనిస్ట్ రాజకీయాలకా? ప్రతిపక్షాన్ని నెపం వేయడం పాలకుల ధోరణి: అధికార పక్షం తన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షంపై ఆరోపణలు చేసుకోవడం కొత్త కాదు. ప్రభుత్వంపై నిరంతరం దాడి ప్రతిపక్ష వ్యూహం: ప్రతిపక్షాలు అధికార పక్షాన్ని నిత్యం విమర్శిస్తూ, ప్రభుత్వాన్ని క్షీణించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ఈ ద్వంద్వ పోరాటం ప్రజలకా? లేక అధికారంలోకి వచ్చేందుకు చేసిన రాజకీయ కుతంత్రానికా? రేవంత్ – కేసీఆర్ రాజకీయ వివాదం: ప్రజలకు లాభమా, నష్టమా? తెలంగాణలో ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మధ్య తీవ్ర రాజకీయ పోటీ నెలకొంది. కేసీఆర్ రాజకీయ చాణిక్యుడు, రేవంత్ తనదైన శైలిలో వేగంగా ఎదుగుతున్న నాయకుడు. కానీ, ఈ ఇద్దరు పరస్పరం తిట్టుకుంటూ, విమర్శలతో సమయం గడిపితే, ప్రజల ప్రయోజనాలెక్కడ?

ఇద్దరూ కలిస్తే రాష్ట్రానికి లాభమా?

ఒకరి అహంకారానికి మరొకరు సమాధానంగా వ్యవహరిస్తే తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకమే. రెండు వర్గాలు కలిసి అభివృద్ధి గురించి ఆలోచిస్తే, రాష్ట్రం కొత్త దారిలో నడుస్తుంది. కానీ, ఈ ఇద్దరు ఒకరి మీద ఒకరు ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తే, తెలంగాణ ప్రజలకు మిగిలేది సమస్యలే.

రాజకీయ కలహాల వెనుక ఉన్న మర్మం

ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు గెలుచుకోవాలనే ప్రయత్నం

రాష్ట్రం సంక్షోభంలో ఉంటే తమకు లాభమనే స్వార్థ రాజకీయాలు

పార్టీల వ్యక్తిగత దురుద్దేశాలకు ప్రజలను బలి చేయడం

తెలంగాణ రాజకీయ వ్యవస్థ మారాల్సిన సమయం ఆసన్నం!

ప్రజలకు అవసరమైనది వాగ్దానాల పతాకాలు కాదు, అభివృద్ధి ప్రగతి. ప్రజల ఆరోగ్యం, విద్య, ఉద్యోగ అవకాశాల కోసం పోరాడండి. రాజకీయ వేదికలను ఆధిపత్య పోరాటాలకు వాడకండి. ప్రజలకు ఆర్థిక సంక్షేమ పథకాలను నమ్మదగినవిగా అమలు చేయండి. రాజకీయ హస్తప్రయోగం కాకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని నడపండి. తెలంగాణ రాజకీయ నేతలకు ప్రజల హెచ్చరిక ఈ అహంకార రాజకీయాలు కొనసాగితే ప్రజలు ఇక మౌనం పాటించరు. ప్రజలు మిమ్మల్ని ఎన్నుకోవడమే కాదు, తొలగించగలరు కూడా. తెలంగాణ అభివృద్ధి కోసం మీ రాజకీయ వ్యూహాలను మార్చుకోండి. పార్లమెంట్, అసెంబ్లీ వేదికలు ప్రజా సంక్షేమ చర్చల కోసం ఉపయోగించండి, పరస్పర దూషణల కోసం కాదు. తెలంగాణ సమర్థ పాలనకు, నిజమైన ప్రజా సంక్షేమానికి మార్గదర్శకత్వం ఇవ్వాలంటే, నాయకులు అహంకారాన్ని విడిచి, అభివృద్ధి కోసం శ్రమించాలి."



# బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

మునుగోడు : ప్రజా గాయకులు, ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాతను నిండు పార్లమెంటులో అవమాన పరుస్తూ మాట్లాడటం మనమందరం చూసాం. ఇప్పుడు మరో కేంద్రమంత్రి బండి సంజయ్ తెలంగాణ ప్రజా గాయకుడు, బలహీనవర్గాలను ఏకం చేసి ఎన్నో పోరాటాలు నిర్వహించి ప్రజా యుద్ధనౌకగా పేరు పొందిన గద్దర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. గద్దర్ తన జీవితంలో ఎన్నో నంది అవార్డులను సైతం వదిలేసారని పద్మశ్రీ అవార్డు లాంటివి వారికి అవసరం లేదని గద్దర్ పేరే ఒక అవార్డు లాంటిదని గద్దర్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉండటమే కాకుండా భారత దేశంలో అట్టడుగు ప్రజల గుండెల్లో దాగి ఉన్న గొప్ప వ్యక్తి అని, మహనీయుడని కొనియాడారు. బిజెపి వాళ్లు దేశంలో దళితుల మీద, అట్టడుగు వర్గాల ప్రజల మీద ప్రత్యక్ష దాడులు చేయడమే కాకుండా ఆ వర్గాలకు చెందిన మహనీయులను మీద కూడా రాజకీయంగా దాడి చేయడం సరైన పద్ధతి కాదని ఇలాంటి వైఖరినీ బిజెపి నాయకులు మానుకోకపోతే ఈ మతతత్వ, మతోన్మాద పార్టీ అయిన బీజేపీ నీ భౌతికంగా ప్రజలకు దూరం చేసి బొంద పెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని బిజెపి నాయకులు మహనీయుల పట్ల ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు, మరోసారి మహనీయుల పట్ల ఇలాంటి వైఖరి పునరావృతం అయితే ఎక్కడికి అక్కడ అడ్డుకొని బిజెపి వాళ్లను విడదీసే పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. ఇప్పటికైనా గద్దర్ మీద అసభ్యకరంగా మాట్లాడిన బండి సంజయ్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, నాయకులు శివ, నరేష్, ప్రేమ్ సాగర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను మోసం చేసే విధంగా కేంద్ర బడ్జెట్ : ఖర్గే

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఢిల్లీ: కేంద్ర బడ్జెట్ ప్రజలను మోసం చేసే విధంగా ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. గత పదేళ్లలో మధ్యతరగతి ప్రజల నుంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు మాత్రం రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. అనేక పాపాలు చేసిన తర్వాత భక్తి మార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా బీజేపీ తీరు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈరోజు ఆయన ఎక్స్ వేదికగా బడ్జెట్‌పై స్పందిస్తూ, యావత్ దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో బిజీగా ఉందని విమర్శించారు. పన్ను మినహాయింపుతో సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని బీజేపీ చెబుతోందని, దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పోరాడుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం ప్రశంసల కోసం తాపత్రయపడుతోందని అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువత ప్రస్తావన లేదని, మహిళా సాధికారత లేదని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న దిశగా చర్యలు లేవని ఆయన విమర్శించారు. ప్రయివేటు పెట్టుబడులు పెంచేందుకు ఎలాంటి చర్యలు ప్రకటించలేదని మండిపడ్డారు. ఎగుమతులు, పన్ను శ్లాబుల అంశాలను ప్రస్తావించడం ద్వారా కేంద్రం తమ వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తోందని ఆయన అన్నారు.



# గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం ..

నివాస్ న్యూస్ ప్రతినిధి

పెద్దవంగర : గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని గొర్రెల మేకల పెంపకందారు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన ప్రభుత్వం ప్రశ్నించే గొంతులో నొక్కి ఎందుకు కుట్ర చేస్తున్నాదని విమర్శించారు. గత ప్రభుత్వం గొల్ల కురుమలకు మోసం చేసినట్టే, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీ నెరవేర్చకుండా మొండి చేయి చూయించి అప్పులు చేసి డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. గొల్ల కురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేకపోవడం గమనార్హం. పశుసంవర్ధ శాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడంతో ముఖ్యమంత్రి దగ్గరే పశుసంపర్ధక శాఖ ఉండడంతో సమస్యలపై కలిసే అవకాశం లేకపోవడంతో గొల్ల కురుమలు సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గొల్ల కురుమల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వెంటనే సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని, గొర్రెలు మేకల పశుగ్రాసం కోసం ప్రతి గ్రామంలో సొసైటీకి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు వృద్ధాప్య పెన్షన్ అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొల్ల కురుమలకు రూపాయలు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. యాదవులు ఐక్యంగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం మండల అధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కందుల బుచ్చన్న, ఉపాధ్యక్షులు కందుల శ్రీశైలం, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి, ముఖ్య సలహాదారులు కసరబోయిన కుమారస్వామి, కూకట్ల వీరన్న, ఎరసాని రామ్మూర్తి, ఆవుల మహేష్, భారీ విక్రమ్, సలహాదారులు నిమ్మల వీరన్న, ఊడుగుల రమేష్, కందుల యాకరాజు, పల్లె కొమురయ్య, ఉడుత వెంకన్న, గజ్జి వేణు, సోమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కొత్తవి కట్టలే..హైడ్రా, మూసీ ప్రాజెక్టు పేరిట కూల్చివేతలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్కటీ కొత్తగా కట్టలేదనీ, హైడ్రా, మూసీ ప్రాజెక్టుల పేరుతో కూలగొడుతున్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. కేసీఆర్ దూరదృష్టితో పదేండ్ల కాలంలో పట్టణాలు ఎంతో అభివృద్ధి సాధించాయనీ, జాతీయ అవార్డులు పొందాయని గుర్తుచేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మున్సిపల్ చైర్మెన్లు, చైర్‌పర్సన్‌లను ఆయన సత్కరించారు. పట్టణీకరణ అపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని గుర్తుచేశారు. పదేండ్లు డైలాగులు కొడితే పట్టణాలు అభివృద్ధి కాలేదనీ, పక్క ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం వంటి నిరంతర ఫోకస్తోనే తెలంగాణలో మోడల్ పట్టణాలు తయారయ్యాయని వివరించారు. పదవీ కాలం ముగిసిన చైర్మెన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలనీ, చేసిన అభివృద్ధిని చూసి ప్రజలే గెలిపిస్తారని చెప్పారు. కొత్త జిల్లాలు, మున్సిపాలిటీలు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిపాలన మరింత దగ్గర అయిందని గుర్తుచేశారు. ప్రజల ఆస్తుల విలువ కూడా పెరిగిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పట్టణాల్లో ప్రజల ఆస్తుల విలువ తగ్గిపోయిందన్నారు. నల్లగొండ పట్టణాన్ని సమూలంగా అభివృద్ధి చేస్తే మంత్రులు అడ్డగోలు మాట్లాడుతున్నారని విమర్శించారు. నల్లగొండలో నాలుగు నెలలుగా సిబ్బందికి ఎందుకు జీతాలివ్వలేదని ప్రశ్నించారు. తనను బచ్చగాడు అంటున్న మంత్రి కోమటిరెడ్డి సీనియర్ అయ్యిండి పట్టణాభివృద్ధికి ఏం చేస్తున్నారని నిలదీశారు. మోసపూరిత 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు పాలన చేయడం రావడం లేదని విమర్శించారు. టకీ టకీ మని పైసలు పడుతాయన్నారుగానీ..చెప్పినట్టుగానే టకీ టకీమని ఢిల్లీ పెద్దలకు పైసలు కొడుతున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరున్నర లక్షల రేషన్‌కార్డులిస్తే కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదని అబద్ధాలు చెబుతున్నదని విమర్శించారు.




# మిర్చి రైతును 'నల్లి'పి నలిపి..!

నివాస్ న్యూస్ ప్రతినిధి

'రెక్కాడితే గానీ డొక్కాడని' గిరిజన రైతులు వారంతా.. ఏండ్ల తరబడి వ్యవసాయాన్ని నమ్ముకొని బతుకీడుస్తున్నారు. కష్టమొచ్చినా.. నష్టమొచ్చినా.. మిర్చి సాగుతోనే అనే నమ్మకం వారిది. ఇండ్లు కట్టాలన్నా.. పెండ్లిండ్లు చేయాలన్నా.. పిల్లలను చదివించాలన్నా.. భూములు కొనాలన్నా.. తమ జీవితాల్లో మెరుపు మిరపతో మాత్రమేనని నమ్ముతున్నారు. ఆ విశ్వాసంతోనే భూములు లేకున్నా ఎకరం రూ.20 వేల నుంచి రూ.25వేల వరకూ కౌలుకు సేద్యం చేస్తున్నారు. ఒక్కో రైతు మూడు, నాలుగు నుంచి పది ఎకరాల వరకూ భూమి తీసుకొని మిర్చి సాగు చేస్తున్నా.. నాలుగేండ్లుగా నల్లి తెగుళ్లు నలిపివేస్తున్నాయి. 2021–22లో మొదలైన తామర, పిండి, నల్ల, ఎర్ర నల్లుల ప్రభావంతో మిర్చి దిగబడులు గణనీయంగా పడిపోయాయి. ఎకరానికి 40 క్వింటాళ్లు వచ్చే పంట ఇప్పుడు 25కు లోపలే పరిమితమైంది. ఈ ఏడాది పండిన పంటలో కూడా నాణ్యత లేదు. ప్రస్తుతం రెండోసారి పంట తీతలు చేపట్టారు. మొదటి దఫా రెండు ఎకరాల పంట ఏరితే మూడు క్వింటాళ్లు ఎర్రవి, 8 క్వింటాళ్లు తాలు మిర్చి వచ్చిందని గిరిజన ఆదర్శ మహిళా కౌలు రైతు భూక్యా చాందిని వాపోయింది. పువ్వుకు 50కి పైగా నల్లులు ఉండటంతో గూడలు రాలుతున్నాయని తెలిపింది. విడతకు రూ.5వేల విలువ చేసే పురుగుమందులు రోజు విడిచి రోజు పిచికారీ చేస్తున్నా పూత రాలటం, కాయ దెబ్బతినటం, ఆకులు ముడత రావటం.. ఆగట్లేదని ఆవేదన చెందింది. ఒంటరి మహిళైనా 30 ఏండ్ల నుంచి వ్యవసాయం చేస్తోంది. తనకు ఏనాడూ ఇలాంటి దుస్థితి రాలేదని కన్నీరు పెట్టింది.

తెగుళ్లకు తాళలేక అప్పులపాలై 10 కుంటల భూమి అమ్మకం..

'లేపాలన్నా.. పడేయాలన్నా.. మిరపతోటే' అనే అభిప్రాయం చాలా మంది రైతుల్లో ఉంది. అదే నమ్మకంతో 30 ఏండ్లుగా మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేస్తున్న గిరిజన రైతు భూక్యా శ్రీనివాసరావు తోటలు నల్లి తెగుళ్ల బారిన పడుతున్నప్పటి నుంచీ ఆర్థికంగా చితికిపోయాడు. అప్పులపాలై తనకున్న సొంత భూమి పది కుంటలు అమ్మేశాడు. వ్యవసాయం తప్ప మరో పనితెలియని ఆయన ఈ ఏడాదీ బంగారం బ్యాంకుల్లో తాకట్టుపెట్టి అప్పుతెచ్చే పంట పెట్టుబడులు పెడుతున్నాడు. ముందుగానే ఎకరానికి రూ.25వేల చొప్పున మూడెకరాలకు రూ.75వేల కౌలు చెల్లించాడు. ఇప్పుడా కౌలు కూడా పూడే పరిస్థితి లేదు. మొదటి, రెండోసారి పంట దిగుబడులు, ధరను బట్టి చూస్తే మరింతగా అప్పుల ఊబిలోకి కూరుకుపోయే ప్రమాదంలో ఉన్నాడు. మొదటిసారి 8 క్వింటాళ్ల దిగుబడి వస్తే దానిలో 5 క్వింటాలూ తాలే. అవి అమ్మితే పట్టుమని రూ.50వేలు కూడా రాలేదు. దానిలో కోత కూళ్లే రూ.36వేలకు పైగా అయ్యాయి. ఇప్పుడు ఏరుతున్న పంట కూడా నాసిరకంగానే ఉంది. పంట ఎర్రబారి, నల్లిసోకి ఆకులు ముడుచుకుపోయాయి. కాయలకు మచ్చలు వచ్చాయి. పూలు మొగ్గలుగా ఉండగానే రాలుతున్నాయి. ఉన్న పూలల్లోనూ ఒక్కోదానిలో వందలాది నల్లులు ఉన్నాయి. మూడురోజులకోసారి రూ.5వేలు ఖర్చుపెట్టి పురుగుమందులు పిచికారీ చేస్తున్నా ప్రయోజనం లేదని రైతు శ్రీనివాసరావు కంటనీరు పెట్టాడు.

అప్పులపాలై ముగ్గురు రైతులు ఆత్మహత్య..

రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 2.34 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. దీనిలో అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 59,262, మహబూబా బాద్‌లో 48,234, జోగులాంబ గద్వాలలో 37,801, జయశంకర్ భూపాల పల్లిలో 19,982, సూర్యాపేటలో 14,919, భద్రాద్రి కొత్తగూడెంలో 10,420 ఎకరాల్లో ఈ సీజన్‌లో మిర్చి సాగైంది. గతేడాది 2023–24లో రాష్ట్రవ్యాప్తంగా 3,92,303 ఎకరాల్లో సాగు చేస్తే 7,94,417 మెట్రిక్ టన్నుల మిర్చి దిగుబడి వచ్చింది. గత మూడు, నాలుగేండ్లుగా మిర్చి తెగుళ్ల వ్యాప్తి ఎక్కువగా ఉండటం.. ఏటేటా ఖర్చులు పెరుగుతున్నా.. దిగుబడు లు, ధరలు తగ్గుతుండ టంతో రైతులు అప్పులపాల వుతున్నారు . మిర్చి సాగును గణనీయంగా తగ్గిస్తున్నారు. ఈ ఏడాది ఖమ్మం జిల్లాలో ఇప్పటికే ముగ్గురు గిరిజన మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రఘునాథపాలెం మండలం కోటపాడు, రేగులచలక ఒక్కొక్కరు, కూసుమంచి మండలంలో మరో రైతు అప్పులతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంకా చాలామంది నష్టపోయిన వారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారు.




# ట్రాక్టర్ బోల్తా.. ఒకరు దుర్మరణం

బోనకల్ : పొట్టకూటి కోసం 25 మంది వ్యవసాయ కూలీలు ఆంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లాలో కూలీ పనుల కోసం ట్రాక్టర్‌పై వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. పదిమందికి తీవ్ర గాయాలు కాగా మరో పదిమందికి స్వల్ప గాయాలయ్యాయి. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఈ సంఘటన ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలోని వైరా–జగ్గయ్యపేట ప్రధాన రహదారిలోని సాగర్ కాలువ వద్ద శుక్రవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ గ్రామానికి చెందిన 25 మంది వ్యవసాయ కూలీలు ఆంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల కేంద్రానికి చెందిన రైతుకు మిర్చి పనుల కోసం రైతు పంపించిన ట్రాక్టర్‌లో వెళ్తున్నారు. బోనకల్ గ్రామం దాటగానే సాగర్ కాలువ సమీపంలో ట్రాక్టర్ డ్రైవర్ ముందుగా వెళుతున్న ఓ వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోగా ఎదురుగా లారీ వస్తుండటంతో ఒక్కసారిగా డ్రైవర్ కంగుతున్నాడు. దాంతో ట్రాక్టర్ రోడ్డు పక్కనే ఉన్న గుంతలో బోల్తా పడింది. కూలీలు.. యార్లగడ్డ వరమ్మ, ఆత్మకూరి లక్ష్మీదేవి, లింగనబోయిన నాగమణి, మరీదు ధనలక్ష్మి, నిమ్మగడ్డ సుబ్బమ్మ ట్రక్కు కింద పడ్డారు. మిగిలిన 20 మంది కూలీలు ఆ పక్కనే నీటి గుంతలో పడ్డారు. ట్రక్కు కిందపడిన యార్లగడ్డ వరమ్మ(60) అక్కడకక్కడే మృతి చెందింది. ఆత్మకూరు లక్ష్మీదేవి, లింగనబోయిన నాగమణి, మరీదు ధనలక్ష్మి, నిమ్మగడ్డ సుబ్బమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు, పొలాల్లో ఉన్న రైతులు బోల్తా పడిన ట్రక్కును పైకి లేపి వారిని బయటకు తీశారు. నీటి గుంతలో పడ్డ మరో 20మందిని స్థానికులు కాపాడారు.వీరిలో మరీదు పద్మ, గాలి కృష్ణవేణి, మొర్ల మహాలక్ష్మి, మరీదు శైలజ, మొర్ల నారాయణమ్మ, లింగం సుశీల, పసల త్రివేణి, పెద్ద గౌండ్ల వెంకటరమణ,మరీదు సత్యం, జామిలిలకు తీవ్ర గాయాలయ్యాయి.

# కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వం కళాశాలలో వసతులు

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
## విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి
## తిక్కవరపు రామిరెడ్డి జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి :-ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావులి పేర్కొన్నారు... గురువారం కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.. ముందుగా విద్యార్థులు కళాశాల వార్షికోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.. కళాశాల ప్రాంగణంలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గతంలో ఇదే కళాశాలలో నేను చదువుకున్నానని చెప్పుకోవటానికి చాలా గర్వంగా ఉందని తెలిపారు.. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుఉప ముఖ్యమంత్రి లికొణిదల పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని దానిలో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనం సదుపాయం కల్పించారని తెలిపారు.. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారి ఆశలు నిరాశ చేయకుండా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో మంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని విద్యార్థులకు ఎటువంటి అనుమానాలు ఉన్న వెంటనే అధ్యాపకులకు తెలియజేసి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్, ఎంసెట్ లలో మంచి ర్యాంకులు సాధించి వివిధ హెూదాలలో ఉన్నారని మీరు కూడా బాగా చదివి మంచి ఉద్యోగాలు పొంది కందుకూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.



ఈ కళాశాల అభివృద్ధికి మరియు మౌలిక వసతులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.. కళాశాలలో బాగా చదువుకొని మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది.. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర షేక్ రఫీ, కూనం నరేంద్ర, షేక్ సలాం మరియు ఇతర పార్టీ నాయకులు, కాలేజీ అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# విశాఖలో హీరో మోటోకార్ప్ డెస్టినీ 125 వాహనాలు

ఎంవిపి కాలనీ :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హీరో మోటోకార్ప్ నూతనంగా రూపొందించిన సరికొత్త డిస్టిడి 125 మోడల్ కు చెందిన 3 వాహనాలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం రీజనల్ డైరెక్టర్ వరా రవీంద్ర ప్రారంభించారు. గురువారం ఉదయం మద్దిలపాలెం సమీపంలోని శ్రీ హర్ష ఆటోమొబైల్ షో రూమ్ లో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీరో సంస్థ గత ఎన్నో ఏళ్లుగా పేద, మధ్య తరగతి వారికి అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ధరలలో హీరో మోటోకార్ప్ వాహనాలు అందిస్తుందని , ఈ నూతన వాహనం వినియోగదారులను ఆకర్షిస్తుందని అన్నారు.

అనంతరం హీరో మోటో కార్ప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అవినాష్ మాట్లాడుతూ ఈ నూతన డెస్టినీ 125 కుటుంబ సమేతంగా ప్రయాణించే దానికి అనుకూలంగా రూపొందించబడిందని అన్నారు. తమ అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ తో పాటు విశాఖ మార్కెట్లో ఇటువంటి వాహనాల కొనుగోలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన అన్నారు. వినియోగదారులకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉండే విధంగా దీన్ని రూపొందించడం జరిగిందని అన్నారు.

# పట్టణ ప్రజల పరిశుభ్రతకు ప్రాధాన్యత ...

## నీటి కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించటమే ధ్యేయం..
## 19.40 కోట్ల రూపాయలతో 9.6 యమ్ యల్ డి మురుగు నీటి శుద్ధి కర్మాగార శంకుస్థాపన ... ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు...

కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి – కందుకూరు పట్టణ ప్రజలకు పరిశుభ్రతకు మరియు పట్టణంలో నీటి కాలుష్యం నివారించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణము అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.. కందుకూరు పురపాలక సంఘం పరిధిలో 19.40 కోట్ల స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో మురుగు నీటిని శుద్ధి చేసే 9.6 యమ్ యల్ డి సామర్థ్యంతో నూతనంగా నిర్మిస్తున్న శుద్ధి కర్మాగార కేంద్రానికి గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం దీటైన చర్యలు చేపట్టిందని దానిలో భాగంగానే మురుగునీటి శుద్ధి కేంద్రం కర్మాగారాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీటి శుద్ధి చేయడం అత్యంత అవసరమని కందుకూరు మున్సిపాలిటీ రానున్న కాలంలో ఒక క్లీన్ మున్సిపాలిటీగా మార్చేలా అన్ని చర్యలు తీసుకుంటామని మురుగు నీటిపారుదల సమస్యను తగ్గించేందుకు ఈ శుద్ధి కర్మాగారం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు... మురుగునీటి శుద్ధి కర్మాగారం శంకుస్థాపన



కార్యక్రమంలో భాగంగా అక్కడున్న అధికారులు ఈ శుద్ధి కర్మాగారం లో మురుగు నీటిని శుద్ధి చేసే ప్రక్రియను అధికారులు ఎమ్మెల్యే కి వివరించారు..వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి.ఈ గణపతి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్డేవల్లి వెంకట్రావు, దివి మాధవరావు, నల్లూరి వీరరాఘవులు మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# ఎన్నికల కోడ్ నే పద్యంలో విగ్రహాలకు ముసుగులు

విజయనగరం:నివాస్ న్యూస్ ప్రతినిధి: ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక సందర్భంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీ నాయకుల విగ్రహాలకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో పట్టణ ప్రణాళికా సిబ్బంది గురువారం ఉదయం ముసుగులను తొడిగారు. ఎన్నికల నిబంధనావళి పూర్తయిన కాలం వరకు విగ్రహాలకు ముసుగులను ఉంచుతారు. ఎన్నికల



సంఘం ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిందని ప్రకటించిన తర్వాత విగ్రహాలకు ముసుగులను తొలగిస్తారు. దీంతో నగరంలో అన్ని రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలకు ముసుగులను తొడిగే ఏర్పాట్లు చేస్తున్నారు.

# చీరందంలో రెజీనా క్లీన్ అండ్ గ్రీన్!



అయితే రెజీనా చీర ధరించడానికి ఇక్కడో ప్రత్యేకత ఉంది. బీచ్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో ఉన్న చెత్తా చెదారం చేతికి గ్లౌవ్స్ వేసుకుని క్లీన్ చేస్తోంది. చెన్నై బ్యూటీ రెజీనా షెడ్యూల్ ఎంత బిజీగా ఉందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా ఒక్క విజయం కూడా కనిపించడదు. మరి 2024 లో పరిస్థితి ఏంటి? అంటే ఆ రెండు సంవత్సరాలను మించి సినిమాలు చేస్తోంది. మరో క్రేజీ కాంబో షురూ ప్రస్తుతం ఆరు సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ్..హిందీలో కలిపి అన్ని సినిమాలకు కమిట్ అయింది. అయితే వీటిలో 'ఉత్సవం' అనే తెలుగు సినిమా ఒకటి ఉంది. కానీ ఇది డిలే అవుతోన్న ప్రాజెక్ట్. దాంతో సంబంధం లేకుండా రెజీనా మిగతా సినిమాలతో బిజీగా ఉంది. దాదాపు 17 ఏళ్లగా ఇండస్ట్రీలో ఇలా జర్నీ కొనసాగించడం అంటే చిన్న విషయం కాదు. సక్సెస్ లుంటే తప్ప అవకాశాలు రాని రోజుల్లో రెజీనా మాత్రం అందుకు భిన్నంగా సినిమా అవకాశాలు అందుకుంటుంది.

# జాన్వీ.. ఇప్పుడే అసలు గేమ్ మొదలైంది..


సెకండ్ మూవీగా ఫీ మేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. మొదట్లోనే ఆమెకు బ్యాక్ గ్రౌండ్ ద్వారా మంచి అవకాశాలు వచ్చాయి. తండ్రి బోణి కపూర్ కూడా బాలీవుడ్ బడా నిర్మాత కావడంతో జాన్వీ కపూర్ కి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్ లో మొదటి అవకాశం వచ్చింది. సైరత్ రీమేక్ ధడక్ తో ఆమె హీరోయిన్ గా అడుగుపెట్టి సూపర్ హిట్ అందుకుంది. సెకండ్ మూవీగా ఫీమేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది. ఆ మూవీ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత ఈ బ్యూటీ చేసిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అవన్నీ కూడా బోనీ కపూర్ నిర్మించినవే కావడం విశేషం. కూతురు కెరీర్ కోసం బోణి కపూర్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ సినిమా పడుంటే..! అయితే కూతురుని బాలీవుడ్ లో నిలబెట్టడానికి బోనీ కపూర్ చేసిన ప్రయత్నాలు పెద్దగా సక్సెస్ కాలేదు. ఆ సినిమాలు ఆమెకి ఆశించిన స్థాయిలో



గుర్తింపు తీసుకురాలేదు. అయితే తెలుగులో ఊహించని విధంగా దేవర మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించే అవకాశం ఈ అమ్మడు సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. దసరాకి ప్రేక్షకుల ముందుకి రానుంది. మూవీపైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కి జోడీగా 16లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఖరారు అయ్యింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ మూవీ సిద్ధం అవుతోంది. తాజాగా ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇన్ని రోజులు బాలీవుడ్ లో ఎన్ని సినిమాలు చేసిన జాన్వీ కపూర్ కి ఆశించిన గుర్తింపు రాలేదు.

# డబుల్ ఇస్మార్ట్ రెమ్యునరేషన్.. ఇది అసలు మ్యాటర్


ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. టాలీవుడ్ లో ఎనర్జిటిక్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటుడు రామ్ పోతినేని. ఈ జెనరేషన్ యువ హీరోలలో స్టైలిష్ లుక్ తో అమ్మాయిల కలల రాకుమారుడు అనే ఇమేజ్ కూడా రామ్ కి ఉంది. సక్సెస్, ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అతను సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాని రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అయితే కొన్ని కారణాల వలన ఈ మూవీ షూటింగ్ ఆగింది.



దీనికి రామ్ కారణం అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలుస్తోంది. కేవలం ఆర్థిక సమస్యల కారణంగా కొద్ది రోజులు మూవీ షూటింగ్ వాయిదా వేశారంట. ఆ సినిమా పడుంటే..! ఈ సినిమా కోసం రామ్ రెమ్యునరేషన్ తీసుకోకుండా ప్రాఫిట్ లో షేర్ తీసుకొని చేయడానికి సిద్ధం అయ్యాడు. ముందుగా అడ్వాన్స్ తీసుకొని చేయాలని అనుకున్న కూడా తరువాత నిర్ణయం మార్చుకొని ప్రాఫిట్ షేర్ కి ఒకే చెప్పాడు. దీంతో మళ్ళీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అయితే లైగర్ మూవీ ఇంపాక్ట్ డబుల్ ఇస్మార్ట్ మీద పడినట్లు తెలుస్తోంది. వీలైనంత వేగంగా పూరి జగన్నాథ్ ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేయడంపై ఫోకస్ చేశాడని తెలుస్తోంది.

## నివాస్ న్యూస్ సినిమా

# వేదిక నడుము మాయ.. బికినీ కంటే ఘాటుగా..



నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. రెండు పదుల వయసులోకి రాకముందే సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన అందాల వేదిక భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ఈ బ్యూటీకి ఇప్పటివరకు ఇండస్ట్రీలో సాలిడ్ హిట్ అయితే పడలేదు. కానీ గ్లామరస్ బ్యూటీగా మాత్రం మంచి గుర్తింపు అయితే అందుకుంటుంది. నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. అయితే ఆమె బ్యాడ్ లక్ ఏమిటో కానీ పెద్ద సినిమాలలో అవకాశాలు మాత్రం అస్సలు రావడం లేదు. ఇక ఎ మాత్రం ఖాళీగా ఉండకుండా అమ్మడు ప్రతి ఏడాది రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు చేసుకుంటూ కనిపిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ సినిమా పడుంటే..! రీసెంట్ గా ఈ బ్యూటీ పోస్ట్ చేసి కొన్ని ఫోటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. ముఖ్యంగా తన నడుము అందాలతో ప్రతిసారి అమ్మడు సరికొత్తగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల మరోసారి ఈ బ్యూటీ తన నడుముతో ఫోటోలకు ఫోజు ఇచ్చిన విధానం కుర్రాళ్ళ మనసులను దోచేసింది. గతంలో బికినీలో కూడా దర్శనమిచ్చిన ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సరికొత్తగా కనిపిస్తోంది అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక వేదిక మహారాష్ట్రలో పుట్టి పెరిగింది. మొదట మోడల్ గా మంచి గుర్తింపును సొంతం చేసుకున్న ఆమె ఆ తర్వాత బాలీవుడ్లో అవకాశాల కోసం ప్రయత్నం చేసింది.